# పదవ తరగతి విద్యార్థులకు బీపీ నాయక్ స్పెషల్ బూస్ట్- గోల్డెన్ ఛాన్స్ : బీపీ నాయక్

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, మార్చి 12: శనివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటిసారిగా పబ్లిక్ ఎగ్జామ్స్ రాయబోతున్న పదవ తరగతి విద్యార్థులకు అండగా ఉంటూ, భరోసా కల్పిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బిపి నాయక్ గారు విద్యార్థులకు లేఖలు రాశారు. ఈ సందర్భంగా మండలంలో పలు పాఠశాలలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వాళ్లలో మనోధైర్యాన్ని నింపారు. పరీక్షలకు పూర్తిగా సంసిద్ధం అయ్యేవిధంగా ఉత్సాహాన్ని నింపారు. కస్తూర్బా విద్యార్దులకు పరీక్ష కిట్ లను అందజేశారు. అడ్వకేట్ మోర్ల వంశీ, చవల రాజేష్, భూక్యా గోపి లతో కలసి బోనకల్ హైస్కూల్, రావినూతల హైస్కూల్, షైన్ హై స్కూల్, సెయింట్ మేరీస్ హై స్కూల్, కస్తూర్బా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు బాగా రాయాలని, ఒత్తిడికి గురికావద్దని శాంతంగా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ఎండాకాల సమయంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ తగినంత నిద్ర ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ ప్రిపేర్ అవ్వాలని సూచించారు. ఈ పరీక్షలు మీ భవిష్యత్తును నిర్ణయించలేవు కానీ విద్యార్థులు పెట్టే శ్రద్ధ పెట్టిన శ్రమ వారి ఆత్మవిశ్వాసం వారి జీవితాన్ని పూర్తిగా రూపొందిస్తాయని అన్నారు. వంశీ మాట్లాడుతూ ఈ సమయంలో విద్యార్థులు ఒంటరి కాదు వారితోపాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మన తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు పూర్తిచేసి మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ పిల్లలను ప్రోత్సహిస్తూ బంగారు అవకాశాలను వారి ముందు పెట్టారు. మండలంలో మొదటి మూడు ర్యాంకులు (కనీసం ఒక బాలిక) సాధించిన వారికి బీపీ నాయక్ తో పాటు విమానంలో ప్రయాణించే అవకాశం. మండలంలో మొదటి పది ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, టాటా కన్సల్టెన్సీ కంపెనీ, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా లాంటి దిగ్గజ కంపెనీల క్యాంపస్ సందర్శన లేదా శ్రీహరికోటలోని ఇస్రో పరిశోధన కేంద్ర సందర్శించే అవకాశాన్ని ఇచ్చారు.

మండలంలో మొదటి పది ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఒక గంటపాటు ఐఏఎస్ లేదా ఐపీఎస్ అధికారితో సంభాషించే అవకాశంతోపాటు వారితోపాటు లంచ్ మీటింగ్ ను ఆఫర్ చేశారు. ఈ బంగారు అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ పరీక్షల సమయంలో మొబైల్ వాడకం తగ్గించి పూర్తిగా జాగ్రత్త సబ్జెక్టుల మీద కేంద్రీకరించి గొప్ప విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# అర్హులు దరఖాస్తు చేసుకోవాలి: సూర్యాపేట ఆర్డిఓ- ఆర్ . వేణు

సూర్యాపేట(భారత్ శక్తి జిల్లా ప్రతినిధి)మార్చి 12:



కొత్త రేషన్ దుకాణాల డీలర్ల కోసం అర్హులైన స్థానికులు దరఖాస్తు చేసుకోవాలి అని ఆర్డీవో ఆర్ వేణు మాధవరావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేటలో 9 మండలాల్లో ఆత్మకూర్ ఎస్ మండలంలో(2) గట్టికల్లు, శెట్టిగూడెం గ్రామం, చివ్వేంల మండలంలో(2) చందుపట్ల గ్రామం, వాల్య తండా, జాజిరెడ్డిగూడెం మండలంలో(1) కొమ్మాల గ్రామం, మోతే మండలంలో(2) నరసింహపురం తుమ్మ గూడెం గ్రామం, నాగారం మండలంలో(1) వర్ధమానుకోట గ్రామం, నూతనకల్ మండలంలో(1) ఎడవెల్లి గ్రామం, సూర్యాపేట మండలంలో (3)ఇమ్మంపేట గ్రామం, సూర్యాపేట పట్టణం, తాళ్లకాంపాడు గ్రామం, తిరుమలగిరి మండలంలో (2)మాలిపురం, తిరుమలగిరి గ్రామం, తుంగతుర్తి మండలం లో(1) రావులపల్లి గ్రామలలో డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఖాళీగా ఉన్న 15 కొత్త రేషన్ దుకాణాలకు రేషన్ డీలర్లు ఈనెల16 నుండి ఏప్రిల్ 14 వరకు పదవ తరగతి పాస్ అయి, తమకుల ధ్రువీకరణ సర్టిఫికెట్, 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు లోపు ఉన్నవాళ్లందరూ అప్లై చేసుకోవాలని తెలిపారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న 46 & 47వ వార్డుల కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న - లక్ష్మినారాయణ



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 12: ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులకు ప్రభుత్వం గురువారం కళాభారతీ లో అవగాహన ( శిక్షణ ) కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 46 ఉ 47వ వార్డుల కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న - లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

# డిజిటల్ చెల్లింపుల అవగాహన వారోత్సవాలు

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, మార్చి 12:

భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తన "హర్ పేమెంట్ డిజిటల్" మిషన్‌లో భాగంగా, 2026 మార్చి 9 నుంచి మార్చి 15 వరకు 'డిజిటల్ చెల్లింపుల అవగాహన వారోత్సవాలను' నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం "సురక్షితమైన డిజిటల్ చెల్లింపులు" అనే థీమ్‌తో, "థోడా ధ్యాన్ సే" (కాస్త జాగ్రత్తగా) అనే సందేశంతో దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా, విస్తృతగా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ముఖ్యమైన అంశాలు

భద్రతకే ప్రథమ ప్రాధాన్యత: డబ్బు పొందేందుకు ఎప్పుడూ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవద్దు లేదా పిన్ ఎంటర్ చేయవద్దు.

క్రెడెన్షియల్స్ గోప్యత: పిన్ లేదా ఓటిపి ని ఎవరితోనూ పంచుకోవద్దు. ఇది మీ డిజిటల్ సంతకం వంటిది.

నమ్మశక్యం కాని ఆఫర్లు: నమ్మలేనంత గొప్పగా అనిపించే ఆఫర్లను ఎప్పుడూ నమ్మవద్దు.

తనిఖీ చేయడం అలవాటుగా మార్చుకోండి: డబ్బు పంపే ముందు గ్రహీత పేరు, నగదు మొత్తం, ఇతర వివరాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయకుండా పంపవద్దు.

ప్రధాన సందేశం:

సురక్షితమైన డిజిటల్ లావాదేవీల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ "డిజిటల్ పేమెంట్ మిత్ర"గా మారాలని ఈ ప్రచారం ప్రోత్సహిస్తోంది.

# గౌడ ప్రజాప్రతినిధుల సన్మానం విజయవంతం చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12 (భారత శక్తి ): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పేరాలకట్టయ్య ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 14న గౌడ కుల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు గౌడ యువజన సంఘం నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గునుగంటి కమలాకర్



తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గౌడ కుల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయవాది నలమాస కృష్ణ, సినీ హీరో సుమన్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా అధ్యక్షులు చింతనూరి శ్రీనివాస్, ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పెల్లి మధు గౌడ్,గౌడ సంఘః జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్న, గోప నాయకులు బిక్కు వెంకటేశ్వర్లు,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు నలమాస సాయి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల జోరు.

## -10వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 13, ( భారత శక్తి): వేములవాడ మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి. పట్టణంలోని 10వ వార్డు (కబ్రస్థాన్) పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ నరాల శేఖర్ కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, ముస్లిం పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ..ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతోనే ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు సాధ్యమయ్యాయని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యేకు ఉన్న చిత్తశుద్ధికి ఈ పనులే నిదర్శనమని ఆయన కొనియాడారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలకవర్గం అంకితభావంతో కృషి చేస్తుందని చైర్మన్ పేర్కొన్నారు. వార్డుల్లో ఉన్న మౌలిక వసతుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వార్డులో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, ముస్లిం పెద్దలు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కమిషనర్‌లను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి, మున్సిపల్ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గుడిహత్నూర్‌లో ఉద్యోగం పేరుతో మోసం... ఇద్దరు అరెస్ట్.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 12(భారత శక్తి) గుడిహత్నూర్ మండలంలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నిరుద్యోగ యువతిని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎల్. శ్రీకాంత్ గురువారం వెల్లడించారు.

పోలీసుల వివరాల ప్రకారం, గుడిహత్నూర్ మండలం సీతగొంది గ్రామానికి చెందిన ఒక యువతిని నిందితులు ఆదివాసీ నాయకులమని చెప్పి, తమకు ఉన్న పరిచయాలతో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికారు. ప్రారంభంలో రూ.1 లక్ష డిమాండ్ చేయగా, బాధితురాలు పేద కుటుంబానికి చెందినదని చెప్పడంతో రూ.50 వేలకే ఒప్పుకున్నట్లు తెలిపారు.

ఈ క్రమంలో బాధితురాలు 2024 ఆగస్టు నెలలో రెండు విడతల్లో ఫోన్‌పే ద్వారా మొత్తం రూ.15,000 నిందితులకు పంపింది. అనంతరం ఉద్యోగం ఇప్పించకుండా ఆమెను తప్పించుకుంటూ వచ్చారని, డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినప్పుడు బెదిరింపులకు కూడా పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొంది.

ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి కొంత నగదు స్వాధీనం చేసుకుని, న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

ఈ కేసులో నిందితులు ఆత్రం గణపతి అలియాస్ గుణవంత్ (53), తండ్రి రాజు, మావల గ్రామం, ఆదిలాబాద్





జిల్లా మరియు

సలాం వరుణ్ అలియాస్ సలాం ఆరుణ్ కుమార్ (27), తండ్రి దాము, ఆదివాసి స్టూడెంట్ యూనియన్ జిల్లా సెక్రటరీ, రామ్నగర్, ఆదిలాబాద్ పట్టణం అని పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో డబ్బులు అడిగే వ్యక్తులను నమ్మవద్దని, ఎవరైనా ఈ విధంగా మోసం చేయడానికి ప్రయత్నిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు. వీరి వల్ల మోసపోయిన బాధితులు ఇంకెవరైనా ఉన్నట్లయితే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

# ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి,12(భారత శక్తి) నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.

ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

# చిన్నారులకు కాటుక ప్రమాదం

**-కంటి ఇన్ఫెక్షన్లకు కారణం కావచ్చు**

**-బాల వైద్య నిపుణురాలు డా నాళం స్వప్న.**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 12 (భారత శక్తి)చిన్న పిల్లలకు కాటుక పెట్టడం ఆరోగ్యపరంగా హానికరమని బాల వైద్య నిపుణురాలు డా. నాళం స్వప్న (ఎంబీబీఎస్, ఎమ్‌డీ పీడియాట్రిక్స్) తెలిపారు. నిర్మల్ పట్టణంలోని స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆమె మాట్లాడారు.పిల్లలు అందంగా కనిపించాలనే ఉద్దేశంతో చాలా మంది తల్లిదండ్రులు కాటుక పెడుతుంటారని, అయితే కాటుకలో ఉండే కొన్ని పదార్థాలు చిన్నారుల సున్నితమైన కళ్లకు హానికరం కావచ్చని ఆమె పేర్కొన్నారు. దీని వల్ల కంటి ఇన్ఫెక్షన్లు, అలర్జీలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.చిన్నపిల్లలకు కాటుక పెట్టడం అనేది శాస్త్రీయ ఆధారం లేని ఒక మూఢ నమ్మకం మాత్రమేనని, తల్లిదండ్రులు ఈ అలవాటును మానేయాలని డా. స్వప్న సూచించారు. పిల్లల ఆరోగ్యంలో ఏవైనా సమస్యలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.సంప్రదించండి: 9104104108, 8886806661

చిరునామా: స్తూపం ఎదురుగా, డాక్టర్స్ లేన్, నిర్మల్.

